# ముద్దుగారే యశోద

**రచన:** శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య
**తాళం:** ఏక తాళం

**రాగం:** కురంజి
**క్రియలు:** 4

**<u>పల్లవి:</u>**
ముద్దుగారే యశోద ముంగిటి ముత్తెము వీడు
తిద్దరాని మహిమల దేవకీ సుతుడు॥ - 2
||ముద్దుగారే||

**<u>చరణం 1:</u>**
అంతనింత గొల్లెతల అరచేతి మాణిక్యము
పంతమాడే కంసుని పాలి వజ్రము - 2
కాంతుల మూడు లోకాల గరుడపచ్చపూస - 2
చెంతల మాలోనున్న చిన్ని కృష్ణుడు॥ - 2
||ముద్దుగారే||

**<u>చరణం 2:</u>**
రతికేళి రుక్మిణికి రంగుమోవి పగడము
మితి గోవర్ధనపు గోమేధికము - 2
సతమై శంఖుచక్రాల సందుల వైఢూర్యము - 2
గతియై మమ్ము గాచే కమలాక్షుడు॥ - 2
||ముద్దుగారే||

**<u>చరణం 3:</u>**
కాళింగుని తలలపై గప్పిన పుష్యరాగము
ఏలేటి శ్రీ వేంకటాద్రి ఇంద్రనీలము - 2
పాలజలనిధిలోన పాయని దివ్య రత్నము - 2
బాలుని వలె తిరిగే పద్మనాభుడు॥ - 2

ముద్దుగారే యశోద ముంగిటి ముత్తెము వీడు
తిద్దరాని మహిమల దేవకీ సుతుడు॥ - 2
దేవకీ సుతుడు....... - 2